క్లుప్తంగా

యువత, రైతుల సమస్యలు పరిష్కరిస్తా



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత, రైతుల సమస్యలను పరిష్కరించేందుకే తాను పోటీలో ఉన్నట్లు స్వతంత్ర్య అభ్యర్థి గంట చరితరావు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్‌ను అభివృద్ధి చేయడంలో ఇక్కడి పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఇందూర్ జిల్లా ప్రజలు మంచి ఆలోచనతో ఓటు వేసి తనను గెలిపిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు కంప్యూటర్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

సాహిత్యం చాలా గొప్పది



నిజామాబాద్‌నాగారం: నిజ జీవితంలో సాహిత్య ప్రక్రియ చాలా గొప్పదని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాహిత్యం వలనే జీవితంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. ప్రభుత్వం సాహిత్యకారులను గౌరవించాలని, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి వేములశేఖర్, రంజిత్ తదితరులున్నారు.

ఈత వనాల కోసం ఐదెకరాల భూమి అందిస్తాం



ఖలీల్‌వాడి: గౌడ కులస్తులు ఈత వనాలు పెంచుకోవడానికి ఐదు ఎకరాల భూమిని అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యాదగిరి బాగ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌడ కులస్తులు, కుటుంబాలకు ప్రమాద బీమా అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి భూమి ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గౌడ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ప్రత్యేక దృష్టి



మోపాల్: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్నిరకాల వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ రామేశ్వర్ తెలిపారు. మండలంలోని న్యాల్‌కల్, సిర్‌పూర్, మోపాల్, బోర్గాం(పి)లోగల పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, సమస్యల గురించి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ రోజు టెంట్లు, వీల్ చైర్లు, విద్యుత్, తాగునీరు, తదితర వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు



ఇందల్వాయి: ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పోలింగ్ బూతుల్లో ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు హెచ్‌ఈవో శంకర్ తెలిపారు. ఇందుకోసం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందిని సమాయత్తం చేశామన్నారు. ఈమేరకు గురువారం వారికి ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై వివరించినట్లు తెలిపారు.

రోడ్లపై పశువుల సంచారం

- వాహనాలకు అడ్డుగా రావడంతో చోటుచేసుకుంటున్న ప్రమాదాలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



దుబ్బ ప్రాంతంలో డివైడర్ మధ్యలో మొక్కలను తింటున్న పశువులు



వీక్లీ బజార్ రోడ్లపై సంచరిస్తున్న పశువులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాల్లో పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. దీంతో రోడ్లపై వెళుతున్న వాహనదారులకు పశువులు అడ్డు రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

జిల్లా కేంద్రాంలో ముఖ్యంగా అంగడిబజార్, పెద్ద బజార్, నాందేవ్‌వాడ, గాయత్రినగర్, కోటగల్లి, సీతారాంనగర్, ఆనంద్‌నగర్, పూలాంగ్, దుబ్బ, పూసలగల్లీ ప్రాంతాల్లో ఆవులు, ఎద్దులు ఎక్కువగా సంచరిస్తుంటాయి. వాటిని పట్టించుకునే వారు లేక చివరకు తిరిగి నడిరోడ్డుపైన నిద్రిస్తున్నాయి. దీంతో రాత్రివేళ వాహనదారులు పశువులను ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

డివైడర్లపై మొక్కలే ఆహారం..

రోడ్ల వెంబడి సంచరిస్తున్న మూగ జీవులు ఆకలితో అలమటిస్తూ చివరకి డివైడర్ మధ్యలో ఉన్న గడ్డితో పాటు హరిత హారం మొక్కలను మేస్తున్నాయి. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో అనేక పశువులు రోడ్లపైన విచ్చలవిడిగా తిరగడంతో కొందరు పశువులను దొంగచాటున అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. పశువుల యజమానులు, గోశాల సేవకులు, మున్సిపల్ అధికారులు పశువులను పట్టించుకోకపోవడంతో వాటికి రక్షణ లేకుండాపోయింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, గోశాల నిర్వాహకులు స్పందించి, రోడ్లపై సంచరించే పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, సంరక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..

నగరంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న ఆవులు, గేదెలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాటికి ఆహారం లేక కూరగాయలు అమ్ముకునే వారి వద్దకు వెళ్లి కూరగాయలను తింటున్నాయి. రోడ్లపై పశువులు సంచరించడంతో పాటు రాత్రివేళ నిద్రిస్తున్నాయి. గోసేవా సమితి, పశువుల యజమానులు పట్టించుకోని వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

–విజయ్, ఆనంద్‌నగర్

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



ధర్పల్లి: మండలంలోని ధమ్మనపేట్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, ప్రవీణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మగుట్టలోని 21వ డివిజన్‌లో గురువారం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు వైశాక్షి సంతోష్, రేంజర్ల గంగాధర్, పోశెట్టి, కృష్ణ, ప్రతిభ శంకరమ్మ, ఈశ్వరమ్మ ఉన్నారు.



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్, నర్సింగ్‌పల్లి గ్రామాల్లో గురువారం ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలకు అవసరమైన పథకాలు, అభివృద్ధిపై కాంగ్రెస్ విజన్‌తో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, గంగాప్రసాద్, కూర గంగాధర్, రాములు, సతీష్‌రావు, నరహరి,సాయిలు,గంగాధర్ పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం, దూస్‌గాం తండా, నక్కలగుట్ట తండా, నడిమితండా గ్రామాల్లో

పొలిటికల్ కార్నర్

గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు నర్సింహరెడ్డి, బూస సుదర్శన్, జంగం శాంతయ్య, షాదుల్లా, న్యాస రాజేశ్వర్, సాయారెడ్డి, రాజలింగం, సుందర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి, వివేక్‌నగర్‌తండాలలో గురువారం కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయిరెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమి ఏర్పడడం ఖాయం అన్నారు. ప్రజలు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు గడ్డం గంగారెడ్డి, నర్సారెడ్డి, బాలకిషన్, ఆర్మూర్ గంగారెడ్డి, వినోద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల్లో నిజామాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.గంగాధర్‌గౌడ్, నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, ఒడ్డం నర్సయ్య, నీరడి పద్మారావు, నడిపన్న, సుందర్, గుడాల లింగం, నయీమ్, యూసుఫ్, ఫైజల్ పాషా, అంజయ్య, రంజిత్, యెన్నోళ్ల రాజు, సురేష్, గడ్డం గంగాధర్, ప్రమోద్, బండి సాయిలు, మల్లయ్య పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని మద్దుల్ అటవీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధి హామీ పనుల వద్ద బీఆర్‌ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి కూలీలను కలిసి, ఎన్నికల్లో పార్టీ



ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు రాజు పాల్ రెడ్డి, నజీర్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్గుల్‌లో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. సికింద్రా పూర్‌లో ఎంపీపీ కుంచాల విమలరాజు, కొలిప్యాక్‌లో మాజీ ఎంపీపీ దికొండ హరిత, శ్రీనివాస్, మునిపల్లిలో వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి ప్రచారం చేశారు. భోజన్న, జైపాల్, ప్రదీప్, గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా సీపీఐ(ఎంఎల్) నాయకుల ప్రచారం



డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నేత వేల్పూర్ భూమయ్య ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జేపీ గంగాధర్, వాసరి సాయినాథ్, భారతి, దేవస్వామి పాల్గొన్నారు.

ప్రజాపంథా మాస్‌లైన్ ఆధ్వర్యంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్‌లో గురువారం ప్రజాపంథా మాస్‌లైన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. వెంకన్న, చంద్రపు సాయాగౌడ్, దండు గంగమల్లు, డప్పు గంగారాం, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



సిరికొండ: మండలకేంద్రంలోని పలువురు నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు జగన్ మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ సంగీతరాజేందర్, సంతోష్‌రెడ్డి, సంతోష్, రాజారెడ్డి, సురేందర్, ప్రకాష్, బాలరాజు, సాయిచరణ్, గంగాధర్, అన్సర్, రామస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి పలువురు..

సిరికొండ: మండలంలోని న్యావనంది, రావుట్ల గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, ప్యాట్ల అశోక్‌లు ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కం



డువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, రమేష్‌గౌడ్, నరేందర్, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన పలువురు యువకులు, వివిధ కులాల సంఘ సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ భగవాన్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, కృష్ణ, రాజేందర్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.



ఉత్తమ విద్యార్థికి అభినందన



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన విద్యార్థి భార్గవ్‌రెడ్డి ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ ఫలితాల్లో 10 జీపీఏ సాధించాడు. ఈసందర్భంగా గురువారం రూరల్ ఎమ్మెల్యే తన కార్యాలయంలో విద్యార్థిని అభినందించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

ఐడియా అదిరింది



నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని ఓ పెట్రోల్ బంక్‌లో ఎండలను దృష్టిలో పెట్టుకొని యజమాన్యం ఏకంగా పెట్రోల్ పోసే యంత్రానికి జోర బొంతలు కట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు నీటితో తడుపుతున్నారు. వాహనదారులు పెట్రోల్ కోసం వచ్చినప్పుడు పెట్రోల్ పోసే యంత్రానికి కట్టిన బొంతను చూసి అందరు అవాక్కవుతున్నారు. ఎండవేడికి ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా నిర్వాహకులు చేసిన ఐడియా అదిరిందంటూ వాహనదారులు పేర్కొంటున్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

రెంజల్: మండలంలోని సాటాపూర్‌లో ఉన్న పోలింగ్‌బూత్‌లను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ గురువారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల, జీపీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే బూత్‌లను పరిశీలించిన ఆయన స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంపీవో గౌస్, కార్యదర్శి మహబూబ్‌అలీ ఉన్నారు.

బీజేపీతోనే దేశంలో సురక్షిత పాలన



సమావేశంలో మాట్లాడుతున్న దినేశ్ కులాచారి

సిరికొండ: దేశంలో ప్రతి ఒక్కరికీ బీజేపీతోనే సురక్షితమైన పాలన అందుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పేర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు న్యావనంది, రావుట్ల గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. దేశానికి ప్రధానిగా మోదీ ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అర్వింద్‌ను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం న్యావనందిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు ఒక సైనికుడిలా పని చేయాలని ఆయన సూచించారు. జంగిలోడితండా, మెట్టుతండా, నడ్మితండాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు దినేష్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రామస్వామి, నక్క రాజేశ్వర్, సతీష్, లింబాగౌడ్, రాజులు, గంగాధర్, గోవింద్, గోపి, రాజేందర్, రంజిత్‌రెడ్డి, బాబురావు, సంజీవ్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



నల్లవెల్లి గ్రామంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

ఇందల్వాయి: దేశంలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా సిర్నాపల్లి, నల్లవెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు బీజేపీ, బీఆర్‌ఎస్ నేతల మాటలు నమ్మవద్దని అన్నారు. బీజేపీ ప్రభుత్వం జిల్లాకు చేసింది ఏమీ లేదని, బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లి ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేదలకు ఇళ్లు, అర్హులకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నల్లవెల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్, మునిపల్లి సాయిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, దన్న రాజు, గంగాధర్, నీరడి గంగారాం పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి



వర్నిచౌరస్తాలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలో కేసీఆర్ హయాంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరిగిందని నిజామాబాద్ అర్బన్‌మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నగరంలోని వర్నిచౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా గణేశ్‌గుప్తా మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కావాలంటే పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. బీజేపీ ఎంపీ అర్వింద్ ఐదు సంవత్సరాల్లో నిజామాబాద్‌లో చేసింది ఏమి లేదన్నారు. మేయర్ దండు నీతూ కిరణ్, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, సుదాం రవిచందర్, సీతారాం, సదానంద్, మల్కాయి మహేందర్, ఆకాష్ పాల్గొన్నారు.

ప్రజలను నిలువు దోపిడీ చేసిన బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిరికొండ: ప్రధాని మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ విమర్శించారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించాలని ప్రజలను కోరారు. నాయకులు దేవరాం, రామకృష్ణ, గంగాధర్, దామోదర్, రమేష్, బాబన్న, నారాగౌడ్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,200	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	66,600	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
జిర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	70	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: ప్రతినిధి-2 (తెలుగు)-10.45, 4.30, 10.30; కృష్ణమ్మ(తెలుగు)- 1.35,7.30
- స్క్రీన్-2: బ్రహ్మాచారి(తెలుగు)-10.50; ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.40; బాక్(తెలుగు)-4.30; ఆరంభం(తెలుగు)-7.30; కృష్ణమ్మ(తెలుగు)- 10.30
- స్క్రీన్-3: కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లీష్)-10.50,7.35; కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు)- 1.45,4.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ఆ ఒక్కటీ అడక్కు -1.35,7.45; టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30; బాక్(తెలుగు)-10.40
- స్క్రీన్-2: ది ఫల్ గై (ఇంగ్లీష్) - 11.00, 1.50, 7.20, 10.10, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)-4.40
- స్క్రీన్-3: ప్రసన్నవదనం (తెలుగు) - 1.10,4.15, 10.10, శబరి (తెలుగు)-7.20
- స్క్రీన్ -4: బాక్(తెలుగు)-1.10, మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)- 4.20, 7.35, 10.30

- దేవి: టిల్లు స్క్వేర్(తెలుగు)-11.15,2.15; ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-6.15,9.15
- నటరాజ్: కింగ్ డమ్ ఆఫ్‌ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్(తెలుగు)
- లలితామహల్: ప్రతినిధి-2(తెలుగు)
- విజయ్: కృష్ణమ్మ (తెలుగు)